## బనారసీ దాస్ అండ్ అదర్స్

1956

ఏప్రిల

## వర్సెస్

## ది స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ అండ్ అదర్స్

**[ఎస్.ఆర్.దాస్, సి.జె., భగవతి, వెంకటరామ అయ్యర్,**

**బి.పి. సిన్హా మరియు జాఫర్ ఇమామ్ జెజె.]**

భారత రాజ్యాంగం, అధికరణలు 14 మరియు 16 – ప్రభుత్వంలో ఏదైనా నియామకం లేదా ఉద్యోగం కోసం కొత్తవారిని చేర్చుకునేందుకు నిర్దిష్ట అర్హతను నిర్దేశించడానికి ప్రభుత్వానికి గల హక్కు – ఉద్యోగం కోసం ఎటువంటి ప్రాథమిక హక్కు లేని అభ్యర్థులు.

పిటిషనర్లు – మాజీ పట్వారీలు (గ్రామ కరణాలు) – రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగానికి తమను నిరాకరించడం వలన శాసనరీత్యా సమానత్వం మరియు సమానావకాశం నిబంధనలతో కూడిన రాజ్యాంగంలోని అధికరణలు 14 మరియు 16 ఉల్లంఘించబడ్డాయని పేర్కొంటూ రాజ్యాంగంలోని 32 వ అధికరణం కింద సర్వోన్నత న్యాయస్థానంలో మాజీ పట్వారీలు పిటిషనర్లు ప్రస్తుత పిటిషన్ ను దాఖలు చేశారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో దాదాపు 28,000 మంది పట్వారీలు తమ అవకాశాలను మరియు జీతభత్యాలను మెరుగు పరచుకునే నిమిత్తం వారు 'యు.పి. పట్వారీ అసోసియేషన్స్' పేరుతో సంఘాన్ని ఏర్పరచుకున్నారు. వేతనాలు మరియు జీతభత్యాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సంఘం తీర్మానాలను ఆమోదించింది. పెద్ద సంఖ్యలో పట్వారీలు "పెన్ – డౌన్ సమ్మె" కు దిగినప్పుడు ప్రభుత్వం ఈ విషయాలను పరిశీలించింది, ఫలితంగా సంఘం గుర్తింపును ప్రభుత్వం ఉపసంహరించింది. ఇంకా ప్రభుత్వం పట్వారీలను చేర్చుకోవటానికి సంబంధించి మరియు సర్వీస్ నిబంధనలు మరియు విధులకు సంబంధించి సవరించిన నిబంధనలతో ఓ కొత్త " ల్యాండ్ రికార్డ్స్ మాన్యుయల్" ను ప్రచురించింది. అయితే సంఘం ప్రభుత్వం సవరించిన ల్యాండ్ రికార్డ్స్ మాన్యుయల్ పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ పట్వారీలందరూ 1953 ఫిబ్రవరి 2 న రాజీనామాలు సమర్పించాలని తమను 1953 మార్చి 4 నుంచి విధుల నుంచి తప్పించాల్సిందిగా అభ్యర్థించాలని, ఆ తేదీ తర్వాత ప్రభుత్వం కింద పని చేయడానికి అన్ని బాధ్యతల నుండి తాము విడుదల కాబడినట్టుగా భావించాలని ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దాంతో దాదాపు 26,000 మంది పట్వారీలు

రాష్ట్రంలోని రెవెన్యూ పాలనంతటిని స్తంభింపజేసే ఉద్దేశంతోను మరియు తమ డిమాండ్లను ప్రభుత్వం చేత ఆమోదింపజేసేందుకు నిజంగానే రాజీనామా చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం వారి రాజీనామాలను ఆమోదించి వారి వారి విధుల నుండి వారిని 1953 మార్చి 4 లోపునే విముక్తులను చేసింది. మరుసటి తేదీ , 1953 మార్చి 5 న , 'లేఖ్ పాల్స్ ' అనే కొత్త సేవలను రూపొందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది మరియు చాలా మంది పాత పట్వారీలతో సహా కొత్త సిబ్బందిని నియమించి ఆ విధులను నిర్వహించడం ప్రారంభించింది. ఆ నియామకాలలో నిష్కళంకమైన సేవలు అందించిన వారితో సహా రాజీనామాలను ఉపసంహరించుకున్న పట్వారీలు ఉన్నారు. పిటిషనర్లలో కొందరు కొత్త లేఖ్ పాల్స్ కేడర్ లో నియుక్తులయ్యారు. ఆ విధంగా ప్రభుత్వం ఆందోళనలో పాల్గొన్న మాజీ పట్వారీలకు లోకస్ పోయెని టెన్షియా (లాటిన్ పదం – ఒక ఒప్పందం లేదా బాధ్యత నుండి వైదొలగేందుకు లేదా అది పూర్తి చేయడానికి ముందు లేదా ఉద్దేశించిన నేరం చేయకూడదని నిర్ణయించుకునే అవకాశం) అందించింది. అయితే , పునర్ నియామకం నుండి మినహాయించబడ్డ కేటగిరీలోకి వచ్చిన పిటిషనర్ల కు లేఖ్ పాల్స్ నియామకానికి సమానావకాశం నిరాకరించబడిందా, ఆ విధంగా రాజ్యాంగంలోని 16 వ అధికరణ ఉల్లంఘన జరిగిందా అనేది సర్వోన్నత న్యాయస్థానం ముందు పరిశీలనకు ఉన్న ప్రశ్న.

నిర్ధారించబడినది , కొత్త పేరుతో కేడర్ ను పునర్వ్యవస్థీకరించిన తర్వాత పిటిషనర్లు ప్రభుత్వోద్యోగంలో తిరిగి ప్రవేశించకుండా నిరోధించబడ్డారని మరియు రాజ్యాంగంలోని అధికరణం 16 నిర్దేశించిన సమానత్వ నియమాన్ని వర్తింపచేయలేదన్న పిటిషనర్ల వాదన నిస్సారమైనది , ఎందుకంటే కొత్తగా ప్రభుత్వోద్యోగంలో చేర్చుకునే వారికి కొన్ని అర్హతలను నిర్దేశించేందుకు ప్రభుత్వం తనదైన హక్కును కలిగి ఉంది. అందువల్ల సరైన క్రమశిక్షణ లేని విశ్వాస ఘాతమొనరించే వ్యక్తులను మినహాయించే హక్కు ప్రభుత్వానికి ఉంది.

రాజ్యాంగంలోని 16 వ అధికరణం అనేది 14 వ అధికరణంలో నిర్దేశించబడిన సమానత్వానికి సంబంధించిన సాధారణ నియమాన్ని వర్తింపజేయడానికి ఒక ఉదాహరణ , ఇది ప్రభుత్వంలో నియామకాలకు మరియు ఉద్యోగావకాశాలకు ప్రత్యేక సూచన . ఇతర యజమానులందరిలానే, ప్రభుత్వం కూడా ఉపాధి కోసం పెద్ద సంఖ్యలో యత్నించే వారి నుండి ఉత్తమమైన వారిని ఎంచుకోడానికి అర్హత కలిగి ఉంది.

ప్రారంభిక అధికార పరిధి: పిటిషన్ నెంబరు 569/1954.

రాజ్యాంగంలోని అధికరణం 32 కింద ప్రాథమిక హక్కుల అమలు నిమిత్తం.

పిటిషనర్ల తరపున పురుషోత్తమ్ త్రికామ్ దాస్ , ఎస్.ఎన్. ఆండ్లీ మరియు మెస్సర్స్ రాజిందర్ నారాయణ్ అండ్ కంపెనీ కి సంబంధించిన రామేశ్వర్ నాథ్.

ప్రతివాదుల తరపున కె.ఎల్.మిశ్రా , ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ , ఎస్.పి. సిన్హా , కె.బి. అస్థానా మరియు సి.పి. లాల్.

1956 , ఏప్రిల్ 16. తీర్పు రాసి వెలువరించిన వారు

గౌరవనీయ న్యాయమూర్తి సిన్హా. – రాష్ట్రంలో ఉద్యోగాలకు రాజ్యాంగ చట్టంలోని సమానత్వం మరియు సమానావకాశాలు నిరాకరించబడ్డాయన్న ప్రధాన ఆరోపణపై రాజ్యాంగంలోని 14 మరియు 16 వ అధికరణలను అమలు జరిపేలా సహకరించాల్సిందిగా ఈ కోర్టును అభ్యర్థిస్తూ 1వ ప్రతివాది అయిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని దాదాపు 726 మంది మాజీ పట్వారీల తరపున రాజ్యాంగంలోని 32 వ అధికరణం కింద ఈ పిటిషను దాఖలు చేయబడింది. ఉత్తరప్రదేశ్ రెవెన్యూ మంత్రి 2వ ప్రతివాది కాగా, ఆ రాష్ట్ర భూ సంస్కరణల కమీషనర్ 3వ ప్రతివాది. మీరట్ , ముజఫర్ నగర్, అలీఘర్, బదౌన్ మరియు మొరాదాబాద్ కలెక్టర్లు వరుసగా 4 నుండి 8వ ప్రతివాదులు.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో ఉన్న సుమారు 28 ,000 మంది పట్వారీలు తమ అవకాశాలను మరియు జీతభత్యాలను మెరుగుపరుచుకోవాలన్న ఉద్దేశంతో 1940 లో " ది యు.పి. పట్వారీస్ అసోసియేషన్" గా ఏర్పడినట్టుగా కనబడుతోంది. వారు రెవెన్యూ శాఖలో పార్ట్ టైమ్ ప్రభుత్వ ఉద్యోగులు. ఆ రాష్ట్రంలో జమీందారీ వ్యవస్థ రద్దు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత , వారి విధులకు చాలా డిమాండు ఏర్పడింది. సంస్థ సమావేశాలు నిర్వహించి తమ జీత భ త్యాలను పెంచాలని, తమ ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేసింది . రెవెన్యూ మంత్రికి వినతులు మరియు డిప్యూటేషన్ సమాచారాన్ని అనుసరించి ఈ విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి . ఏది ఏమైనప్పటికీ అసమగ్రమైన సలహాతో రాష్ట్రంలోని పట్వా రీలు పెద్ద సంఖ్యలో 1953 జనవరి 9న "పెన్ – డౌన్" సమ్మె చేయడానికి సిద్ధపడ్డారు , ఫలితంగా ప్రభుత్వం 1953 ఫిబ్రవరి 19 న సంఘం అధికారిక గుర్తింపును ఉపసంహరించుకుంది . ఈ లోగా పట్వారీలను చేర్చుకోవడం (రిక్రూట్ మెంట్) , ఉద్యోగ నియమ నిబంధనలు మరియు పట్వా రీల విధులకు సంబంధించిన కొత్త ల్యాండ్ రికార్డ్స్ మాన్యువల్ 1953 జనవరి లో ముద్రించబడింది . ఇది విషయాలను ఒక కొలిక్కి తీసుకువచ్చింది. 1953 జనవరి 26న లక్నోలో సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఆ సమావేశంలో సవరించబడిన ల్యాండ్ రికార్డ్స్ మాన్యువల్ కు వ్యతిరేకంగా సంఘం తీర్మానాలను ఆమోదించింది. పట్వారీలాం దరూ 1953 మార్చి 4లోగా తమ విధుల నుండి విముక్తి పొందాలని అభ్యర్థిస్తూ తమ తమ రాజీనామాలను 1953 ఫిబ్రవరి 2న సమర్పించాలని , ఆ తేదీ తర్వాత ప్రభుత్వం కింద పనిచేయడానికి అన్ని బాధ్యతల నుండి తమంతట తాము విడుదల కాబడినట్టుగా భావించాలని కూడా ఆ ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు . ఆ తీర్మానాన్ని అనుసరించి, రాష్ట్రం మొత్తం మీద దాదాపు 26 ,000 మంది పట్వారీలు రాజీనామా చేశారు . కలిసికట్టుగా రాజీనామాలు సమర్పించడం ద్వారా పట్వా రీలు క్రమశిక్ష ణారాహిత్యానికి ఒడిగట్టారనడంలో సందేహం లేదు . అలా చేయడం ద్వారా , రాష్ట్రంలో మొత్తం రెవెన్యూ పాలనను

స్తంభింపజేయాలని మరియు వారి డిమాండ్లను అంగీకరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు భావించారు; కానీ ప్రభుత్వం వారి సొంత నిర్ణయా నుసారం రాజీనామాలను ఆమోదించే పరిస్థితి వస్తుందని వారు ఊహించలేదు , ప్రభుత్వం వారి రాజీనామాలను ఆమోదించాలని నిర్ణయించుకుంది మరియు పిటిషనర్లు వారి రాజీనామాలను సమర్పించిన వెంటనే 1953 మార్చి 4 లోపు వారి వారి బాధ్యతల నుండి విముక్తి పొందారు . మరుసటి రోజు , మార్చి 5న, ప్రభుత్వం "లేఖ్ పాల్స్" అనే ఓ కొత్త సేవలను రూపొందించినట్లుగా ప్రకటించింది మరియు చాలా మంది పాత పట్వా రీలతో పాటు కొత్త సిబ్బందిని నియమించడం ద్వారా ఆ సేవ ను నిర్వహించడం ప్రారంభించింది . కొత్త కేడర్ లో నిష్కలంకమైన సేవలు అందించిన వారి తో సహా రాజీనామాలను ఉపసంహరించుకున్న పట్వా రీలు కూడా ఉన్నారు . పిటిషనర్లలో 1 32 మందిని లేఖ్ పాల్ కే డర్ లోకి తీసుకున్నారు మరియు ఇంకా చాలామందిని ప్రభుత్వ ఉద్యోగంలో చేర్చుకునే అవకాశం ఉంది . ఆ విధంగా పైన పేర్కొనబడిన ఆందోళనలో పాల్గొని ప్రభుత్వాన్ని స్తంభింపజేసే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం చేతులు నిర్బంధించి తప్పు చేసినట్టు గ్రహించిన మాజీ పట్వారీలకు ప్రభుత్వం లోకస్ పోయెనిటెన్షియా (లాటిన్ పదం – ఒక ఒప్పందం లేదా బాధ్యత నుండి వైదొలగేందుకు లేదా అది పూర్తి చేయడానికి ముందు లేదా ఉద్దేశించిన నేరం చేయకూడదని నిర్ణయించుకునే అవకాశం) అందించింది.

ఓ కొత్త పేరుతో క్యాడర్ ను పునర్వ్యవస్థీకరించడంతో ప్రభుత్వ ఉద్యోగంలోకి తిరిగి రాకుండా అడ్డుకున్నారనేది పిటిషనర్ల ఆవేదన. అయితే కొత్తవారిని చేర్చుకునే విషయానికి సంబంధించి కొన్ని అర్హతలను నిర్దేశించడానికి ప్రభుత్వం తన పరిధిలో హక్కులను కలిగివుందన్న విషయం సుస్పష్టం. సరైన క్రమ శిక్షణ లేని నమ్మకద్రోహులను ఉద్యోగాల నుండి మినహాయించే హక్కు వారికి ఉంది. అందువల్ల ప్రభుత్వం అన్ని విధాలా సమానమైనవారికి సమాన అవకాశాన్ని నిరాకరించిందని చెప్పడానికి లేదు. కొత్త కేడర్ లోని అన్ని ఖాళీలను ప్రభుత్వం శాశ్వతంగా భర్తీ చేయలేదని తెలుస్తోంది. క్రమశిక్షణతో కూడిన ప్రభుత్వ ఉద్యోగం అంగీకరించడానికి సిద్ధంగా వున్న పిటిషనర్లు సంబంధిత అధికారులను సరైన రీతిలో సంప్రదించవచ్చు మరియు ప్రజాసేవ యొక్క అవశ్యాభ్యర్థనకనుగుణంగా ప్రభుత్వం వారి కేసులను సానుభూతితో పరిగణనలోకి తీసుకుంటుందనడంలో మాకు ఏ మాత్రం సందేహం లేదు.

పదవీ విరమణ చేయని మరియు పదవీ విరమణ వయస్సును చేరుకొని పట్వారీలందరూ చేర్చుకోబడతారని, రాజీనామా చేసి ఆ తర్వాత 1953 మార్చి 4 లోగా తమ రాజీనామాలను ఉపసంహరించుకున్న పట్వారీలు కూడా చేర్చుకోబడతారని, ఇంకా రాజీనామా చేసిన మరియు సదరు రాజీనామాలు ఆమోదించబడిన వారిలో కేవలం ఉత్తమ ప్రతిభ గలవారిగా నమోదు కాబడినవారు , ఆందోళనలో చురుకైన పాత్రను పోషించని వారిని మాత్రమే చేర్చుకోబడతారని, ఇంకా వారు మాత్రమే కాక కొత్తవారిని కూడా తీసుకోవడం జరుగుతుందంటూ మార్చి 5వ తేదీ ప్రభుత్వ ఉత్తర్వులలో నిర్దేశించిన కొత్త నియామక ప్రణాళికను ప్రత్యేకించి మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ

ఆదేశాలకు సంబంధించి , పునర్నియామకం నుండి మినహాయించబడిన కేటగిరీలోకి వచ్చిన పిటిషనర్లకు లేఖ్ పాల్స్ గా నియమించడానికి శాసనరీత్యా సమానావకాశం నిరాకరించబడిందని మరియు ఆ విధంగా రాజ్యాంగంలోని 16 వ అధికరణం ఉల్లంఘించబడిందని వాదనలు వినిపించారు. మా అభిప్రాయంలో ప్రభుత్వోద్యోగానికి అవసరమైన అర్హతలను నిర్దేశించడానికి నియామక అధికారికి అవకాశం ఉంటుంది మరియు ప్రభుత్వోద్యోగులలో సరైన క్రమ శిక్షణ నెలకొల్పేందుకు అనుకూలమైన నియమకానికి అవసరమైన ముందస్తు షరతులను నిర్దేశించడానికి ఆ అధికారికి అవకాశం ఉంటుంది. పార్ట్ టైమ్ ప్రాతిపదికన ఇప్పటికే ప్రభుత్వోద్యోగంలో ఉన్న వ్యక్తులు సరైన క్రమ శిక్షణ లేనివారిగా గుర్తింపబడినట్లయితే అటువంటి వ్యక్తులను లేఖపాల్స్ శాశ్వత కేడర్ లో నియమించకపోవడానికి ప్రభుత్వానికి అర్హత ఉంది , ఎందుకంటే అలాంటి వ్యక్తులు యాజమానుల తరపున బాధ్యతగా ఉంటూ విధుల్లో ఉత్తమ ప్రతిభను కనబరచినవారిలా ప్రతిభావంతులు కాదు. రాజ్యాంగంలోని అధికరణం 16 అనేది 14వ అధికరణంలో నిర్దేశించబడిన సమానత్వం యొక్క సాధారణ నియమాన్ని వర్తింపజేయడానికి ఒక ఉదాహరణ , ప్రభుత్వంలో నియామకం మరియు ఉద్యోగావకాశాలకు ఒక ప్రత్యేక సంబంధం. ఇతర యజమానులందరి మాదిరిగానే, ప్రభుత్వోద్యోగం కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుండి ఎంచుకోవడానికి మరియు ఎంపిక చేసుకునేందుకు ప్రభుత్వానికి అర్హత ఉంది.

ఇప్పటికే సూచించినట్లుగా , పట్వారీలు ప్రభుత్వంలో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశారు. ప్రభుత్వం మరియు ఉద్యోగుల దృక్కోణం నుండి లేఖ్ పాల్ కొత్త కేడర్ సంతృప్తికరమైన ప్రాతిపదికన ఇదే ఉద్యోగాన్ని వారంతట వారే తిరిగి నిర్వహించడానికి ఉద్దేశించబడింది. లేఖ్ పాల్స్ లు అధిక వేతన శ్రేణి ఇంకా మెరుగైన అవకాశాలతో ప్రభుత్వంలో పూర్తికాలం పని చేసే ఉద్యోగస్తులుగా ఉద్దేశించబడ్డారు, అయితే ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నిబంధనలకు లోబడి ప్రభుత్వం గనక పార్ట్ టైమ్ ఉద్యోగస్థులుగా క్రమశిక్షణ మరియు బాధ్యత లేనివారుగా గుర్తింపు పొందిన వారినందరి నీ మినహాయించాలని నిర్ణయించినట్లయితే , వారికి ప్రభుత్వంలో నియామకం మరియు శాసనరీత్యా సమానావకాశం నిరాకరించబడినట్లుగా చెప్పలేము. నియామకం కోసం అభ్యర్థులుగా కాకుండా ప్రత్యేక వ్యక్తుల సమూహాన్ని మినహాయించేలా ప్రభుత్వం నిబంధనలను రూపొం దించలేదు. అయితే గతంలో సంతృప్తికరమైన సర్వీస్ రికార్డ్ (ఉద్యోగపు కార్యపట్టిక) లేని వారిని ఉద్యోగంలో పెట్టుకోరాదని శా ఖాపరమైన ఆదేశాలు మాత్రమే జారీ చేశారు. ప్రభుత్వోద్యోగంలో నియామకం అన్నది పోటీ ప్రాతిపదికన ఉండాలి మరియు ప్రభుత్వోద్యోగంలో నియామకానికి గత సర్వీసు రికార్డులో కళంకం ఉన్న వారికంటే నిష్కళంక రికార్డు కలిగినవారు మెరుగైన అర్హత కలిగి వుంటారని చెప్పవచ్చు. గతంలో చాలా సంతృప్తికరమైన సర్వీస్ రికార్డు (ఉద్యోగపు కార్యపట్టిక) ఉన్నవారు మాత్రమే ప్రమోషన్ కోసం పరిగణించబడే ప్రభుత్వ సర్వీసు లోని అదే కేడర్ లో ఉన్నత ర్యాంక్ కు పదోన్నతి పొందేందుకు ప్రభుత్వం ఒక షరతును పూర్వస్థితికి తె చ్చే విధంగా ఈ విషయం ఒక ప్రాతిపదికన నిలుస్తుంది. అందువల్ల రాజ్యాంగంలోని అధికరణం 16 ఉద్దేశించిన విధంగా

తమకు సమానవకాశాలు నిరాకరించార     నే వాదనను రుజువు చేయడంలో పిటిషనర్లు విఫలమయ్యారని నిర్ధారించబడింది.

రాజ్యాంగంలోని 32వ అధికరణం ప్రకారం ఈ కోర్టుకు అభ్యర్థన చేసిన చాలా మంది పిటిషనర్లు ఇంకా అనేక   మంది ఇతరులు , మొత్తం వెరసి 1352 మంది   , 1954 ఆగస్ట్ 24న అలహాబాద్ లోని హైకోర్టు సివిల్ మిస్లేనియస్ రిట్ నంబరు 45/1954 లో వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వుల నుండి ఈ కోర్టుకు అప్పీలు చేసుకునేందుకు అనుమతి దరఖాస్తును ఆ కోర్టు 1955 ఆగస్టు 5 న కొట్టివేసిన తర్వాత , ఇక్కడ అప్పీలు చేయడానికి ప్రత్యేక అనుమతి కోసం (స్పెషల్ లీవ్ పిటిషన్ నెంబరు 426/1955) దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ కోర్టు నిబంధనల ప్రకారం ఈ పిటిషను దాఖలు చేయని కారణంగాను మరియు ప్రత్యేక అనుమతి కోసం పిటిషను దాఖలు చేయడంలో, వాళ్ళు పేర్కొన్న ప్రకారంగానే , 44 రోజుల ఆలస్యం జరిగింది. ఆలస్యానికి మాఫీ కోసం దరఖాస్తుకు మద్దతుగా కోరిన ఏకైక కారణం (సివిల్ మిస్లేనియస్ పిటిషన్ నెంబరు 1402/1955) కేసుకు సంబంధించి పెద్ద సంఖ్యలో ఆసక్తి కలిగిన పిటిషనర్ల నుండి డబ్బు వసూలు చేయాల్సిరావడం. మా అభిప్రాయంలో, ఆలస్యాన్ని మాఫీ చేయడానికి ఇది యుక్తమైన సంజాయిషీ కాదు.

ఫలితంగా    , రాజ్యాంగంలోని 32వ అధికరణం కింద దాఖలైన పిటిషన్ మరియు అప్పీలు చేయడానికి ప్రత్యేక అనుమతి కోసం దాఖలైన పిటిషన్ రెండూ కొట్టి వేయబడ్డాయి. ఖర్చుల ఉత్తర్వులు లేవు.